# యువత రాజకీయాల్లోకి రావాలి

## దేశానికి వెన్నెముక మీరే · విద్యతోనే ఉన్నతి · తెలుగు యువత సమావేశంలో బాబు

**కుప్పం రూరల్, న్యూస్‌టుడే:** 22 సంవత్సరాలలోపు వయస్సున్న 55 శాతం యువత భారతదేశానికి సంపద అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక లక్ష్మీథియేటర్‌లో ఏర్పాటు చేసిన యువత సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమెరికాలో వృద్ధులు ఎక్కువగా ఉన్నారని, చైనా, జపాన్‌లలో సైతం ఇదే పరిస్థితి ఉందన్నారు. భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌ల నుంచి ఎక్కువమంది యువత తమ జ్ఞానాన్ని విదేశాలల్లో ధారపోస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత పెడదోవ పట్టకుండా చదువుకోవాలనే ధ్యేయంతోనే తమ ప్రభుత్వ హయాంలో విద్యకు ప్రాధాన్యమిచ్చామన్నారు. కొండలను సైతం పిండి చేయగల శక్తి యువతకే ఉందని, వారి తెలివితేటల్ని సమాజాభివృద్ధికి ఉపయోగించాలని కోరారు. ఉపాధి అవకాశాలు పొందేందుకు యువతకు అన్నిరకాల శిక్షణలు ఇప్పిస్తామని, రాజకీయాల్లోనికి రావాలనే యువతకు సైతం తర్ఫీదు ఇచ్చే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు అమరనాథరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు, యువత రాష్ట్ర కార్యదర్శి పేరం హరిబాబు, యువత అధ్యక్షులు నాని, స్థానిక నాయకులు బి.సి.నాగరాజు, కె.వి.శ్రీనివాసులు, సత్యేంద్రశేఖర్, గోపినాథ్, చౌడప్ప, ఎంపీపీ వెంకటేశు, సాంబశివం తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నియోజకవర్గంలో మరణించిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఇటీవల మృతిచెందిన దేశం కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. శాంతిపురం మండల యువ నాయకుడు గురుప్రసాద్‌నాయుడు, కుప్పంకు చెందిన మండల యువత కార్యదర్శి మంజునాథ్, దాసేగౌనూరు పంచాయతీ పార్టీ అధ్యక్షులు చంద్రలు మృతి పట్ల సంతాపం ప్రకటించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. మృతుల కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

### పార్టీ తరపున ఆర్థికసాయం

మృతిచెందిన మంజునాథ్ కుటుంబానికి రాష్ట్ర నాయకులు పేరంహరిబాబు, జిల్లా యువత అధ్యక్షులు నాని, రూ.10 వేలు వంతున సాయం అందించారు.



కనమనపల్లెలో పార్టీజెండాకు కట్టిన సైకిల్